అరెస్టులపై బీఆర్ఎస్ ఆగ్రహం

- నల్లగొండలో నిర్బంధంపై మండిపాటు
- సీఎం పర్యటిస్తే అరెస్టులా?
- నిర్బంధాలతో నిరసనలను ఆపలేరు: కేటీఆర్
- రేవంత్.. కేసీఆర్ కాలిగోటికి సరిపోవు : హరీశ్‌రావు
- సీఎం పుట్టినరోజునే నిర్బంధమా? : ప్రశాంత్‌రెడ్డి
- బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాసంఘాల బాధ్యులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ) : సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేస్తే తమ నాయకులను అరెస్ట్ చేయడం ఏమిటని.. ఇదేం దుర్మార్గమని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయటమే కాకుండా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు ప్రజాసంఘాల ప్రతినిధులను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా పరిగణించింది. సర్కారు చర్యలను తీవ్రంగా ఆక్షేపించింది. అరెస్ట్ చేసిన వారిని భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఉమ్మడి నల్లగొండ

జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహా జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ పార్టీ శ్రేణుల అరెస్టులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనలు చేసిన ప్రతిసారీ తమ పార్టీ నేతలను ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టుల పేరుతో నిర్బంధానికి గురిచేయడం అలవాటుగా మారిందని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే తమ నేతల హక్కును కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్ని నిర్బంధాలకు గురిచేసినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై, హామీల అమలో వైఫల్యంపై నిరంతరం ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని తేల్చిచెప్పారు.

> సీఎం రేవంత్‌రెడ్డి తన పుట్టిన రోజున తండ్రి వయసున్న, తెలంగాణ కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తి కేసీఆర్‌ను ఉద్దేశించి నీచంగా మాట్లాడడం విడ్డూరం. ఈ మాటలు రేవంత్ దిగజారుడుతనానికి నిదర్శనం..రేవంత్ తీరు కనకపు సింహాసనమున శునకమును కూర్చుండబెట్టినట్టు ఉన్నది.. కేసీఆర్ కాలిగోటికి కూడా సరిపోని రేవంత్‌రెడ్డిలా మాట్లాడే ముఖ్యమంత్రి ఈ దేశంలో మరెవరూ లేరు.. మూసీ నీటితో కడిగినా రేవంత్ నోటి మురికి పోదు. వంకర బుద్ధి మారదు. - హరీశ్‌రావు

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం వద్ద శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో అశ్వకదళంతో పోలీసుల బందోబస్తు

మూసీ నీటితో కడిగినా నీ నోటి మురికి పోదు : హరీశ్‌రావు

'సీఎం రేవంత్‌రెడ్డి తన పుట్టిన రోజున తండ్రి వయసున్న, తెలంగాణ కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తి కేసీఆర్‌ను ఉద్దేశించి నీచంగా మాట్లాడడం విడ్డూరం. ఈ మాటలు రేవంత్ దిగజారుడుతనానికి నిదర్శనం' అని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. 'రేవంత్ తీరు కనకపు సింహాసనమున శునకమును కూర్చుండబెట్టినట్టు ఉన్నది' అంటూ ఎక్స్‌వేదికగా దుయ్యబట్టారు. కేసీఆర్ కాలిగోటికి కూడా సరిపోని రేవంత్‌రెడ్డిలా మాట్లాడే ముఖ్యమంత్రి ఈ దేశంలో మరెవరూ లేరని ఎద్దేవాచేశారు. 'మూసీ నీటితో కడిగినా నీ నోటి మురికి పోదు. నీ వంకర బుద్ధి మారదు' అంటూ విరుచుకుపడ్డారు. 'బ్యాగులు మోసి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన చరిత్ర నీదైతే.. పోరాడి సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన చరిత్ర మాది' అని పేర్కొన్నారు. రేవంత్ దోపిడీని, దొంగబుద్ధిని నిరూపించి ప్రజాక్షేత్రంలోనే తగిన బుద్ధిచెప్తామని హెచ్చరించారు. కనీసం సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజునైనా రాష్ట్రంలో నిర్బంధాలు, అక్రమ అరెస్టులు లేకుండా పాలన కొనసాగిస్తారని భావించామని, దురదృష్టవశాత్తు ఆ రోజు కూడా నిర్బంధకాండను ఆపలేదని దుయ్యబట్టారు. సీఎం మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలను తీవ్రంగా ఖండించారు. 'రేవంత్ మూసీ పాదయాత్ర.. హంతకుడే సంతాప సభ పెట్టినట్టు ఉన్నది' అని విమర్శించారు. మూసీ మురికి కూపంలా మారడానికి 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన కారణం కాదా? అని ప్రశ్నించారు. 'పాదయాత్ర కాదు.. పాప పరిహారయాత్ర చేసినా కాంగ్రెస్ పాపం పోదు' అని నిప్పులు చెరిగారు. ఒక దగ్గర పేదల గూడు కూల్చి.. మరో దగ్గర నీళ్లు ఇస్తామని పాదయాత్ర చేస్తారా? అని మండిపడ్డారు. హైదరాబాదులో ఇండ్లు కూల్చి, నల్లగొండలో పాదయాత్ర ఎలా చేస్తారని నిలదీశారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే హైదరాబాద్ నుంచే పాదయాత్ర ప్రారంభించాలని సవాల్ విసిరారు.

> మూసీ మురికి కూపంలా మారడానికి 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన కారణం కాదా?.. పాదయాత్ర కాదు.. పాప పరిహారయాత్ర చేసినా కాంగ్రెస్ పాపం పోదు. ఒక దగ్గర పేదల గూడు కూల్చి.. మరో దగ్గర నీళ్లిస్తామని పాదయాత్ర చేస్తారా?.. దమ్ముంటే రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుంచే పాదయాత్ర చేయాలి. - హరీశ్‌రావు

సీఎం పుట్టిన రోజునా నిర్బంధాలా ? : వేముల

సీఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజునా నిర్బంధాలు విధిస్తూ పాదయాత్ర చేయటం సిగ్గుచేటని మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. సీఎం పాదయాత్ర షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోలీసులు దొరికినవారిని దొరికినట్టు అదుపులోకి తీసుకోవడం.. అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. హైడ్రా పేరుతో హైదరాబాద్‌లో కూలగొట్టి.. నల్లగొండలో పాదయాత్ర చేయటం అంటే పుండొకచోట ఉంటే మందొకచోట వేయటం కాదా? అని ప్రశ్నించారు. నల్లగొండలో రైతు పేరు చెప్పి సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేయటం సిగ్గుచేటని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ఎన్ని పాదయాత్రలు, మోకాళ్ల యాత్రలు చేసినా, ఆఖరికి పొర్లు దండాలు పెట్టినా మూసీ పేరిట చేస్తున్న లక్షన్నర కోట్ల దోపిడీని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టంచేశారు. ప్రశ్నించే గొంతులమని గొప్పలు చెప్పుకొన్న కోదండరాం, తీన్మార్ మల్లన్న, రవి, ఆకునూరి మురళి సహా అనేక గొంతులు ఇప్పుడు ఏవని ప్రశ్నించారు.

తిట్టి గొప్పోన్ని కావాలనుకోవడం మూర్ఖత్వం : దేవిప్రసాద్

చంద్రబాబు బ్యాగులు మోసిన రేవంత్‌రెడ్డికి కేసీఆర్‌ను విమర్శించే అర్హత లేదని తెలంగాణ ఉద్యోగ సంఘాల మాజీ చైర్మన్ దేవిప్రసాద్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ చిత్రపటంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆవిష్కరించిన కేసీఆర్‌ను తిట్టి గొప్పోళ్లం కావాలనుకోవడం మూర్ఖత్వమని స్పష్టంచేశారు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్‌రెడ్డికి పోరాట యోధుడి గురించి ఏం తెలుసు? అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేకనే ప్రశ్నించిన కేటీఆర్, హరీశ్‌రావుపై ఎదురుదాడికి దిగుతున్నారని విమర్శించారు.

రేవంత్ నోటిని శుద్ధి చేయాలి : మేడె రాజీవ్‌సాగర్

మూసీ ప్రక్షాళన కంటే ముందు రేవంత్ నోటిని శుద్ధి చేయాలని ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడె రాజీవ్‌సాగర్ విమర్శించారు. కేసీఆర్‌పై పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. పాలన చేతకాకనే కేసీఆర్‌ను తిడుతూ కాలం వెళ్లదీస్తున్నారని పేర్కొన్నారు. అధికారం చేపట్టిన 11 నెలల్లో ఒక్క హామీ అమలు చేయలేని సీఎం.. ఆ సీటు పరువు తీస్తున్నారని ఎద్దేవా చేశారు. 'హైదరాబాద్‌లో కాకుండా నల్లగొండలో ఎందుకు పాదయాత్ర?.. హైదరాబాద్‌లో పాదయాత్ర చేస్తే మూసీ బాధితులు తరిమి కొడతారని భయమా?' అని నిలదీశారు.

మోకాళ్ల యాత్ర చెయ్ : రాకేశ్‌రెడ్డి

'సీఎం రేవంత్‌మూసీ పాదయాత్ర కాదు.. మోకాళ్ల యాత్ర చేయాలి' అని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి హితవు పలికారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తానని మాట తప్పినందుకు ప్రాయశ్చిత్త యాత్ర చేయాలని పేర్కొన్నారు. రాజ్యాన్ని పాలించే రాజు దేవుడిపై ఒట్టేసి మాట తప్పితే ఆ ప్రభావం ప్రజలపై పడుతుందని శుక్రవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. మూసీ పుట్టిన వికారాబాద్‌లో నివాసాలు ధ్వంసం చేసి వలిగొండలో పాదయాత్ర చేయడం విడ్డూరమని ఎద్దేవా చేశారు.

- ట్రిపుల్ ఆర్ బాధితుల నిరసన

సీఎం పర్యటన వరకు వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేయడంతో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిరసన తెలుపుతున్న ట్రిపుల్ ఆర్ నిర్వాసితులు

ఫార్మా బాధిత రైతులను విస్మరించిన కాంగ్రెస్

- ఫార్మాసిటీ రద్దు చేసే వరకు ఆందోళన
- ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త సరస్వతి

యాచారం, నవంబర్ 8: ఫార్మాసిటీని రద్దు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులు పదవులు పొందగానే రైతులను పూర్తిగా విస్మరించారని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయ కర్తలు కవుల సరస్వతి, కుందారపు నారాయణ మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా యాచారంలో ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకుడు కానమోని గణేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేస్తామని, భూములను తీసుకోబోమని చెప్పిన కాంగ్రెస్ నేడు మాట మార్చిందని మండిపడ్డారు. ఎన్నికల ముందు రైతులతో కలిసి పాదయాత్ర చేసి నేడు పదవులు పొందిన డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కోదండరాం, తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఫార్మా భూ బాధిత రైతులను మరిచిపోవడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్టు ఫార్మాసిటీని రద్దు చేస్తామంటూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఫార్మాసిటీకి తీసుకున్న భూములను తిరిగి రైతుల పేరిటే ఆన్‌లైన్ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ చేయాల్సింది మూసీ ప్రక్షాళన కాదని విషం వెదజల్లే ఫార్మాసిటీని ముందు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ నాయకులకు, ప్రజాప్రతినిధులకు ఫార్మా బాధిత రైతులే తగిన బుద్ధి చెబుతారని వెల్లడించారు.

Telangana State Co-operative Apex Bank Ltd.
(State Govt. Partnered Scheduled Bank)
Troop Bazar, Hyderabad-500 001 url: https://tscab.org

Notification for Engagement of Cooperative Interns for TGCAB and 9 DCCBs in the State of Telangana

Applications are invited for Engagement of one Cooperative Intern for TGCAB and one each for 9 DCCBs in the State of Telangana as per the guidelines of NABARD.

The detailed notification containing the eligibility criteria and format of application can be downloaded from the website of TGCAB **"https://tscab.org"**. For further details, contact DGM (HRMD) @ 040-24685597. Last date for submission of applications is **30.11.2024 before 5.00 PM.**

Date: 09-11-2024 Sd/- Chief General Manager

tifr TATA INSTITUTE OF FUNDAMENTAL RESEARCH
(Autonomous Institution of the Department of Atomic Energy, Government of India)
Survey No.36/P, Gopanpally Village, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad - 500 046 Ph: 040-20203040 Website: www.tifrh.res.in

Extension of Due Date : Advt No.2024/04

Candidates may refer to the **Advt No.2024/04** published on 19th October 2024 for recruitment of various posts. It is to inform that the due date for submission of online applications for the posts mentioned therein is extended till **15th November 2024**. All other terms and conditions regarding age, qualifications, experience etc will remain same. For details about Advt. & Application procedure candidates may visit **https://recruitment.tifrh.res.in/applicants/**

Administrative Officer

ముగ్గురు టీఏలు, ఎఫ్ఏ సస్పెన్షన్

- విధుల్లో నిర్లక్ష్యం వహించిన 38 పంచాయతీ కార్యదర్శులకు,
- 20 మంది ఎఫ్ఏలు, 8 మంది టీఏలకు షోకాజ్ నోటీసులు

అచ్చంపేట రూరల్, నవంబర్ 8: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలో ఉపాధి హామీలో విధులు నిర్వర్తిస్తున్న ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్లు, ఒక ఫీల్డ్ అసిస్టెంట్‌పై వేటు పడింది. 2023-24 మార్చి ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి పనులపై జరిగిన సోషల్ ఆడిట్‌లో అవకతవకలకు పాల్పడగా.. విధించిన జరిమానా చెల్లించడంలో విఫలమైన వీరిని సస్పెండ్ చేసినట్టు డీఆర్‌డీవో ఓబులేశ్ తెలిపారు. టీఏలు పర్వతాలు, పరమేశ్, వెంకటేశ్వరీతోపాటు ఎఫ్ఏ నరేశ్‌ను సస్పెండ్ చేశారు. 2024-25 మార్చి లేబర్ బడ్జెట్‌లో కూలీల ముందస్తు జాబితాల తయారీలో విఫలమైన 38 మంది పంచాయతీ కార్యదర్శులు, 8 మంది టీఏలు, 20 మంది ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు చెప్పారు.

అందరి చూపు ఐటీ వైపే..

- దీంతో ఐఐటీల్లో తగ్గుతున్న ప్లేస్‌మెంట్లు
- ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బీఎస్ మూర్తి వెల్లడి

సంగారెడ్డి, నవంబర్ 8(నమస్తే తెలంగాణ): నేటి యువతలో వందకు 90శాతం మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కావాలనే లక్ష్యంతో ఇంజినీరింగ్ చదువుతున్నారని, దీనివల్ల ఐఐటీల్లో ప్లేస్‌మెంట్లు తగ్గుతున్నాయని ఐఐటీ హైదరాబాద్ డైరక్టర్ బీఎస్ మూర్తి అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలోని ప్రతిష్ఠాత్మకమైన టెల్కో, టాటాస్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రాలాంటి కంపెనీల్లో ఇంజినీరింగ్ విద్యార్థులు ఉద్యోగాలు కోరుకోవటం లేదని పేర్కొన్నారు. ఇది ఇలాగే కొనసాగితే వచ్చే 20 ఏండ్లలో దేశంలో రోడ్లు వేయాలన్నా చైనా నుంచి ఇంజినీర్లను తెచ్చుకోవాల్సి వస్తుందని వాపోయారు. ఐఐటీ హైదరాబాద్ అధునాతన ఏఐ, త్రీడి ప్రింటింగ్ టెక్నాలజీ, నానోటెక్నాలజీ, సెమీ కండక్టర్, ఎయిరోస్పేస్ తదితర రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు చేపడుతున్నట్టు వివరించారు. త్వరలోనే 200 కేజీల డ్రోన్‌ను పరీక్షించనున్నట్టు చెప్పారు. డ్రోన్ ఎయిర్ అంబులెన్స్ తయారీపై దృష్టిసారించినట్టు వివరించారు. ఐఐటీ హైదరాబాద్ ఇస్రోతో కలిసి పనిచేస్తున్నట్టు చెప్పారు. త్వరలో స్పేస్ టెక్నాలజీ సెల్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. త్రీడి ప్రింటింగ్‌తో ఐఐటీహెచ్‌లో బ్రిడ్జి నిర్మించామని త్వరలోనే అతిపెద్ద కంపోనెంట్‌ను త్రీడి ప్రింటింగ్‌తో తయారు చేయనున్నట్టు వివరించారు. విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం పెంచడంపై శని, ఆదివారం రెండు రోజులు ఐఐటీహెచ్‌లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో ఐఐటీహెచ్ ప్రొఫెసర్లు సోమనాథ్ మాఝి, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

స్కిల్ యూనివర్సిటీ భవనాలకు భూమిపూజ

- 200 కోట్లతో మేఘా ఇంజినీరింగ్ సంస్థ నిర్మాణం
- వచ్చే తెలంగాణ అవతరణ దినోత్సవం నాటికి పూర్తి

హైదరాబాద్, నవంబర్ 8(నమస్తే తెలంగాణ): యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి మేఘా ఇంజినీరింగ్ సంస్థ ప్రతినిధులు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. వీటి నిర్మాణానికి ఎంఈఐఎల్ రూ.200 కోట్లు ఖర్చు చేయనున్నది. స్కిల్ యూనివర్సిటీ భవన నిర్మాణ పనులను వచ్చే ఏడాది తెలంగాణ అవతరణ దినోత్సవానికి పూర్తి చేస్తామని మేఘా డైరెక్టర్ రవి పీ రెడ్డి తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో అకడమిక్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్స్, లైబ్రరీ, ఆడిటోరియం, క్లాస్ రూములు, ప్రయోగశాలలను నిర్మిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో మేఘా వైస్ ప్రెసిడెంట్ శివకుమార్, ప్రాజెక్టు మేనేజర్ మదన్ కుమార్, వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో 'నమస్తే' విలేకరి హరికిషన్ మృతి

చిల్లంచర్ల హరికిషన్ (ఫైల్)

కోదాడ, నవంబర్ 8: సూర్యాపేట జిల్లా మునగాల మండలానికి చెందిన 'నమస్తే తెలంగాణ' విలేకరి చిల్లంచర్ల హరికిషన్ (53) శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆరు నెలల నుంచి అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని కిమ్స్ దవాఖానలో మృతిచెందారు. హరికిషన్ 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో మునగాల మండల విలేకరిగా 13 ఏండ్ల నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలోనూ వివిధ తెలుగు దినపత్రికల్లో పనిచేసి ప్రజా సమస్యను వెలుగులోకి తెచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రఘునాథం ఐదో కుమారుడు అయిన హరికిషన్.. తెలంగాణ ఉద్యమ సమయంలో మునగాల కేంద్రంగా కీలకంగా పనిచేశారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. హరికిషన్ మృతదేహానికి ఆయన స్వస్థలం మునగాలలో 'నమస్తే తెలంగాణ' నల్లగొండ యూనిట్ బ్రాంచ్ మేనేజర్ తొవిటి మహేందర్, ఎడిషన్ ఇన్‌చార్జి మదూరి నరేందర్, బ్యూరో ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, నివాస్‌గుప్తా, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి నారపరాజు కిషన్‌రావుతోపాటు మండల విలేకరులు నివాళులర్పించారు.

SRI AUROBINDO INSTITUTE OF RURAL DEVELOPMENT
KRISHI VIGYAN KENDRA (ICAR) - GADDIPALLY
Garidepally Mandal, Suryapet District, Telangana-508201.
E Mail Id: gaddipally_kvk6@yahoo.co.in

Applications are invited to the following vacant post under scheme of Krishi Vigyan Kendra,Gaddipally, Suryapet district (NGO) and position Co-terminus with the scheme.

Sl.No.	Vacant Posts/Pay Scale	No.of Positions	Age Limit	Educational Qualification
1	Senior Scientist cum - Head KVK Level 13 A (with rationalized entry pay of Rs. 131400 /-)	01	47 Years	**Essential:** Doctoral degree in relevant subject including relevant basic sciences with 8 years experience in the relevant subject as Scientist/Lecturer/Extension specialist or equivalent position in the pay band-3 of Rs. 15600-39100 with Grade pay of Rs. 5400/Rs. 6000/Rs. 7000/Rs 8000/ having made contribution to research/teaching/extension education as evidenced by published work/innovations and impact.
2	Subject Matter Specialist (Extension) 7th CPC paymatrix - paylevel-10 (Rs.56,100/-)	01	35 Years	**Essential:** Master's degree in Agriculture, (Extension) or equivalent qualifications from a recognized University

Age relaxation For SC, ST=5 Years, BC=3 Years, Physically Challenged =5 Years
Email Ids:gaddipally_kvk6@yahoo.co.in, sairdkvkgaddipally@gmail.com
For details please contact: Mobile Nos: 9290615952, 7569864716
Last date of receipt of applications 15 days from the date of advertisement

Dr. M. Snehalatha, Secretary SAIRD

'ఇథనాల్' వ్యతిరేకులకు వీడీసీ నోటీసులు

ప్రచారంపై వివరణ ఇవ్వాలని తెలిపిన పోలీసులు

దిలావర్‌పూర్, నవంబర్ 8: నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్-గుండంపల్లి గ్రామాల మధ్యలో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమను అడ్డుకునేందుకు ముందుకు రావాలని కోరుతూ రెండు రోజుల క్రితం గుండంపల్లి గ్రామస్థులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. నిర్మల్ జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున.. ఎలాంటి అనుమతి లేకుండా ప్రచారం నిర్వహించారని దిలావర్‌పూర్ ఎస్సై సందీప్ గుండంపల్లి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు శుక్రవారం నోటీసులు అందజేశారు. అనుమతి లేకుండా ర్యాలీ తీసి ప్రచారం చేసినందుకు వీడీసీ సభ్యులు తగిన వివరణ ఇవ్వాలని పోలీసులు పేర్కొన్నారు. నోటీసులకు తాము వివరణ ఇస్తామని వీడీసీ సభ్యులు తెలిపారు.

అమోయ్‌కుమార్‌పై కక్షసాధింపు చర్యలు

నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ

హైదరాబాద్, నవంబర్8 (నమస్తే తెలంగాణ) : ఐఏఎస్ అమోయ్‌కుమార్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నదని నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందిన అమోయ్‌ను ప్రభుత్వం వేధించడం దారుణమని మండిపడ్డారు.గత ప్రభుత్వం భూములకు అక్రమంగా క్లియరెన్స్ ఇచ్చి ఉంటే, ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసే అవకాశముందని, అలా చేయకుండా అమోయ్‌కుమార్‌ను బద్నాం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా వేధింపులు మానకపోతే బీసీ సంఘాలన్నీ ఏకమై అమోయ్‌కు మద్దతుగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

అమోయ్‌పై కేసు నమోదుకు..

ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై కేసు నమోదు చేసి, భూ రిజిస్ట్రేషన్ల అక్రమాలపై విచారణ చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు డీజీపీ జితేందర్‌ను కలిశారు. దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు ఇప్పటివరకు అమోయ్ కుమార్‌తో పాటు ఎమ్మార్వో జ్యోతి, మాజీ ఆర్డీవో వెంకటాచారిని ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈ విచారణకు సంబంధించిన వివరాలను శుక్రవారం డీజీపీకి వివరించినట్టు తెలిసింది. ఆ సమాచారాన్ని సీఎస్ శాంతికుమారికి పంపి, కేసుల నమోదుపై తుది నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. కాగా, రాష్ట్ర పోలీసులు నమోదు చేసే ఎఫ్ఐఆర్‌లు, వాటిపై జరిగే దర్యాప్తు ఆధారంగా మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదుకు ఈడీ అధికారులు కసరత్తు చేస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.

కోర్టు కేసుల లైవ్ ప్రొసీడింగ్స్‌ను రికార్డింగ్ చేయవద్దు

హైకోర్టు రిజిస్ట్రార్ వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): హైకోర్టులో కేసుల విచారణ లైవ్ ప్రొసీడింగ్స్‌ను రికార్డింగ్ చేయరాదని హైకోర్టు రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లైవ్ రికార్డింగ్ చేసి వాటిని మీడియాలో ప్రసారం చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కోర్టు ప్రొసీడింగ్స్ లైవ్‌ను వీడియో తీసి వాటిని టీవీలు, సోషల్ మీడియాలో ప్రసారం చేయడం చట్ట వ్యతిరేకమని, ఇలా చేసినవారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే ఇలా ప్రసారం చేసినవి ఆన్‌లైన్‌లో ఉంటే వాటి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆదేశాల మేరకు ఈ ప్రకటన విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

మెడికల్ కాలేజీ సీట్ల కేసులో..

ఈడీ విచారణకు చలిమెడ లక్ష్మీనరసింహారావు

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): మెడికల్ సీట్ల బ్లాకింగ్ కేసులో చలిమెడ ఆనందరావు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చైర్మన్ చలిమెడ లక్ష్మీనరసింహారావు శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరయ్యారు. మెడికల్ సీట్లను బ్లాక్ చేసి, అధిక ధరలకు విక్రయించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనను ఈడీ అధికారులు గంటలపాటు ప్రశ్నించారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న 12 మెడికల్ కాలేజీల్లో సీట్లను బ్లాక్ చేసి, ఎక్కువ ధరలకు విక్రయించినట్టు ఆరోపణలు రావడంతో నిరుడు జూన్‌లో ఈడీ దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా ఆయా కాలేజీల యాజమాన్యాలకు సమన్లు పంపిన ఈడీ అధికారులు.. ఇటీవల మల్లారెడ్డి మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేందర్‌రెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేశారు.

NCL INDUSTRIES LTD
NCL GROUP
AN ISO 9001 : 2015 COMPANY
7th Floor, NCL Pearl, Near Rail Nilayam, SD Road, Secunderabad - 500026
CIN: L33130TG1979PLC002521 www.nclind.com

EXTRACT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30TH SEPTEMBER 2024

(₹ in Lakhs)

PARTICULARS	STANDALONE						CONSOLIDATED					
	Quarter ended 30.09.2024	Quarter ended 30.06.2024	Quarter ended 30.09.2023	Period ended 30.09.2024	Period ended 30.09.2023	Year ended 31.03.2024	Quarter ended 30.09.2024	Quarter ended 30.06.2024	Quarter ended 30.09.2023	Period ended 30.09.2024	Period ended 30.09.2023	Year ended 31.03.2024
	(Unaudited)					Audited	(Unaudited)					Audited
Total Income	33,385.05	35,846.99	39,477.82	69,363.04	80,044.37	1,66,162.34	33,385.35	35,847.29	39,477.82	69,363.64	80,044.37	1,66,230.30
Net Profit for the period (before tax and Exceptional items)	1,701.30	2,138.33	2,274.08	3,840.62	7,217.56	14,764.84	1,688.08	2,121.37	2,253.84	3,810.44	7,175.62	14,666.48
Net Profit for the period before tax (after Exceptional items)	694.97	2,138.33	2,274.08	2,834.29	7,217.56	14,764.84	681.76	2,121.37	2,253.84	2,804.11	7,175.62	14,666.48
Net Profit for the period after tax (after Exceptional items)	264.51	1,293.53	1,383.76	1,559.03	4,491.75	9,420.22	251.30	1,276.57	1,363.52	1,528.85	4,449.81	9,321.86
Total Comprehensive Income (Net of tax) for the period	264.51	1,293.53	1,383.76	1,559.03	4,491.75	9,379.13	251.30	1,276.57	1,363.52	1,528.85	4,449.81	9,280.77
Paid up Equity Share Capital (Face Value of Rs. 10/- Each)	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28
Reserves(excluding Revaluation Reserve as shown in the Balance Sheet of Previous year)				-	-	80,982.58				-	-	80,386.83
Earnings per Share (of Rs.10/-each) (not annualised) Basic & Diluted	0.58	2.86	3.06	3.45	9.93	20.74	0.56	2.82	3.01	3.38	9.84	20.50

1. The above results for the quarter ended 30th September 2024 have been prepared in accordance with Indian Accounting Standards ("Ind AS") prescribed under section 133 of the Companies Act 2013 ("the Act") read with the relevant rules issued thereunder and other accounting principles generally accepted in India and the guidelines issued by SEBI. 2. The Audit Committee has reviewed the above results and later the Board of Directors approved the above results and its release in their meeting held on 8th November, 2024. 3. The above is an extract of the detailed format of the Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing and Other Disclosure Requirements) Regulations 2015. The full format of the Unaudited Financial Results are available on the web sites of Bombay Stock Exchange Ltd (www.bseindia.com) and The National Stock Exchange of India Ltd (www.nseindia.com), and the Company's web site (www.nclind.com).

Hyderabad
08-11-2024

By Order of the Board
For **NCL Industries Limited**

K GAUTAM - Managing Director

NAGARJUNA CEMENT | NAGARJUNA RMC Powering Constructions | BISON PANEL Cement Bonded Particle Board | BISON Lam Pre-laminated Cement Particle Board | NCLdoor Fit it. Forget it.